

అనుదినం జనపక్షం

నవతెలంగాణ

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

గురువారం 09 ఫిబ్రవరి 2023





ఎంపీడీవో కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ తనిఖీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని బుధవారం జెడ్పీ సీఈవో ఎస్ ప్రసూన రాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 2021- 22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సౌమ్య, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కార్యాలయ సూపరిండెంట్ సాయి దుర్గా లక్ష్మి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎ ఫె క్ట్

బెల్ట్ నిర్వాహకుల బైండోవర్ ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల నవతెలంగాణ దినపత్రికలో 'పల్లెల్లో జోరుగా బెల్టు దందా' అనే కథనానికి కొయ్యూర్ పోలీసులు, కాటారం ఎక్సైజ్‌శాఖ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. మండల కేంద్రమైన తాడిచెర్ల తోపాటు పలు గ్రామాల్లో బెల్టు నిర్వాహకులపై దాడులు నిర్వహించారు. పలువురు బెల్టు దుకాణాల నిర్వాహకులు దేవరకొండ సమ్మయ్య, చల్ల మనోజ్, తిర్రి సమ్మయ్య, ముడు తనపల్లి సత్యనారాయణ, గంట రమేష్,సిద్దిని రాజు,ఓల్లాల రాజలను బుధవారం మండల తహశీల్దార్ శ్రీనివాస్ ముందు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

'రేవంత్' వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్....

- కేసు నమోదు చేయాలని ఫిర్యాదుల వెల్లువ
- నిరసనలకు శ్రీకారం...
- రేవంత్ వ్యాఖ్యలకు సీతక్క మద్దతు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి 'హాత్ సే హాత్ జోడో అభియాన్' పాదయాత్రలో ప్రగతిభవన్‌ను గ్రానైడ్‌లతో పేల్చాలని చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ములుగులో పాదయాత్ర నేపథ్యంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... 10 ఎకరాల్లో 150 గదులతో నిర్మించిన ప్రగతిభవన్ గడీలను తలపిస్తుం దని, ప్రజలకు ఉపయోగం లేని ప్రగతి భవన్‌ను నక్సలైట్లు గ్రానైడ్‌లతో పేల్చిన తప్పు లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు భగ్గుమన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ములుగు పోలిస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ ములుగు మండలం అధ్యక్షులు బాదం ప్రవీణ్ రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. రాష్ట్ర డీజీపీకి రైతు బంధు సమితి అధ్యక్షులు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ క్రమంలో



రేవంత్‌రెడ్డిపై పలు పోలిస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యే అవకాశముందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నర్సంపేటలో నిరసనలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా పాలంపేటలో ప్రారంభించడానికి ముందు రామప్ప దేవాలయంలో రుద్రేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆయన పాదయాత్రను ప్రారంభించి రాత్రి ములుగు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భం గా జరిగిన కూడలి సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రగతి భవ న్‌ను 10 ఎకరాల్లో 150 గదులతో నిర్మించారని, అందులోకి ఎప్పుడైనా మీరు వెళ్లారా ? అంటూ ప్రజలను ప్రశ్నించారు. లేదు అంటూ ప్రజలు సమాధానమి చ్చారు. ప్రగతి భవన్ ఒకనాటి గడీని తలపిస్తుందని, ప్రజలకు పనికిరాని ప్రగతి భవన్‌ను నక్సల్స్ గ్రానైడ్‌లతో పేల్చిన తప్పులేదన్నారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. వెంటనే రేవంత్‌రెడ్డి పై కేసు నమోదు చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపుని వ్వడంతో నర్సంపేట తదితర మండలాల్లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను బీఆర్ఎస్ నేతలు దహనం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట, ఖానాపూర్, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో 'పెద్ది' పిలుపు మేరకు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.

రేవంత్ వ్యాఖ్యలను సమర్థించిన సీతక్క



ప్రగతిభవన్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ములుగు ఎమ్మెల్యే సీతక్క సమర్థించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించడం, రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గం కేసముద్రం మండలంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క స్పందించారు. పాదయాత్రలో ప్రజల సమస్యలు విన్న రేవంత్‌రెడ్డి పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు ఇవ్వకుండా పదెకరాలలో కోట్లాది రూపాయలను వెచ్చించి ప్రగతిభవన్ కట్టడం, అందులో ప్రజలు వెళ్లడానికే అనుమతి లేకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించడంలో భాగంగానే ఆ మాటలన్నారన్నారు. ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవన్ ఉంటే ఏంటి ? లేకపోతే ఏంటి ? అన్నారన్నారు. గతంలో నక్సల్స్ ఎజెండానే మా అజెండా అని కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక తెలంగాణ కోసం ఉద్యమించిన కవులు, కళాకారులు, ఉద్యమకారులపై కేసులు పెట్టడం, ఎన్‌కౌంటర్లు చేయడం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం, తిట్టడం మాకు దీవెనలని సీతక్క వ్యాఖ్యానించారు.



మేడారంలో తిరుగువారం పండుగ..

- వనదేవతలకు ప్రత్యేక పూజలు
- సందర్శకులతో కిక్కిరిసిన మేడారం

నవతెలంగాణ- తాడ్వాయి



మేడారంలో తిరుగువారం పండుగను పూజారులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మేడారం మినీ జాతర ముగిసిన అనంతరం బుధవారం తిరుగువారం పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా పూజారులు తెల్లవారుజామున మేడారంలోని సమ్మక్క గుడి లో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఆడబిడ్డలు మహిళలు, కన్నెపల్లి లోని సారలమ్మ గుడిలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో పూజారులు, ఆడబిడ్డలు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. గుడిని శుద్ధి చేసి ముస్తాబు చేశారు. అనంతరం పూజారులు వారి కుటు-ంబ సభ్యులు హాజరై తిరిగివారం పండుగను ఘనంగా నిర్వహించారు. దీంతో మినీ జాతర ముగిసిపోతుంది. అనంతరం వచ్చే ఆదివారం పూజారులు గ్రామ ప్రజలు అందరూ కలిసి ఊరి బయట వనభోజనాలు చేస్తారు. మినీ మేడారం జాతర అనంతరం సందర్శకులు అధిక సంఖ్యలో హాజరై వనదేవతలను దర్శించుకున్నారు. జంపన్న వాగులో పుణ్య స్థానం ఆచరించి, కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించి గద్దెల వద్దకు చేరుకొని వనదేవతలకు ప్రత్యేక ముక్కులు చెల్లించారు. అనంతరం కంకవనం లోకి చేరి వంట, వార్పు చేసుకుని, భోజనాలు చేసి అనంతరం తిరుగు ప్రయాణం చేశారు.

హరితహారం మొక్కలను జెడ్పీసీఈఓ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవ పూర్ గ్రామపంచాయతీ పరిధి నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం మొక్కల పని ప్రదేశాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈఓ రఘురావన్ పరిశీలించారు. మొక్కలకు గ్రామపం చాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతి శుక్రవారం నీటిని పట్టించి మొక్కలు చనిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలదని అన్నారు. మొక్కలకు ఏర్పాటు చేసిన ట్రీ గార్డులను వాచర్ల సహాయంతో ఎప్పటికప్పుడు సరిచేయాల న్నారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో, ఈజీఎస్ ఏపీవోకు సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీపీ రాణిబాయిరామారావు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ శంకర్ మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలతో ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. ఇప్పటివరకు ఆధార్ కార్డు ఇవ్వకుండా ఉన్న కూలీలను గుర్తించి ఆధార్ కార్డు సేకరించాలని, జాబ్ కార్డునకు ఆధార్ అనుసంధానం లేకుంటే పని కల్పిం చొద్దన్నారు. సూచించారు. ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ సంబంధిత గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీలో మొక్కల సంరక్షణకు కృషి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు గ్రామపంచాయతీలో శానిటేషన్ నిర్వహించాలన్నారు. పన్నులు సకాలంలో వసూలు చేయాలని అన్నారు. సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్‌యార్డ్‌లను వినియోగించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొ ద్దని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

'ఛలో ఢిల్లీ 'విజయవంతం చేయాలి

- ప్రజా సంఘాల నాయకులు


నవతెలంగాణ-మట్టెవాడ

కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం కార్యదర్శులు రామస్వామి, భూక్య స్వామి, ఈసంపల్లి బాబు అన్నారు. బుధవారం ప్రజా సంఘాల నాయకులు మాలోతు సాగర్, నామిళ్ళ స్వామి, పుచ్చకాయ కృష్ణారెడ్డి, అధ్యక్షతన ఉర్సు గుట్ట సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చినప్పటి నుండి కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వారికి పని భద్రత కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు లేకుండా చేస్తున్నదన్నారు. కొన్నేండ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి యజమానులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు చేశారన్నారు. దీంతో కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందన్నారు. ధరల నియంత్రణలో విఫలమైన ప్రధాని మోడీకి దేశాన్ని పాలించే నైతిక హక్కు లేదన్నారు. కేంద్ర బడ్జెట్ సంపన్న వర్గాలకు తప్ప పేదలకు కార్మిక వర్గానికి ఎలాంటి లాభం లేదన్నారు. ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యాక్రమాన్ని విజయవంతం చేసి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అధునాతన యంత్రాలు తెచ్చి వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేసి భూస్వాములకు పెట్టుబడుదారులకు మరింత లాభాలు చేకూర్చేలా చేశారన్నారు. కావాలనే నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులకు స్వేచ్ఛ మార్కెట్ లేకుండా చేస్తోందన్నారు. రాబోయే రోజులలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్, అక్కనపల్లి యాదగిరి, సాజియా, రాధిక, రైతు సంఘం నాయకులు ఆకుల మురళి, కొరబోయిన కుమారస్వామి, సీఐటీయూ నర్సంపేట పట్టణ కన్వీనర్ గుజ్జుల వెంకన్న గున్నాల ప్రభాకర్, మూడేడ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ తెరుచుకున్న మృత్యుకుహరం

- ప్రమాదం జరిగినపుడే మూసేయడం పరిపాటేనా ?

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల పరిధి పస్రా గ్రామం ప్రారంభంలో ఉన్న పెట్రోలు బంక్ 163వ జాతీయ రహదారి నిన్నటి వరకు మూసి ఉండగా నేడు మళ్ళీ తెరుచుకుంది. ఈ ప్రాంతంలో ఇప్పటికీ ఏడుగురు ద్విచక్ర వాహనదారులు మతిచెందారు. మళ్లీ ఓపెన్ చేయడం వల్ల ఎంతమంది మరణిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రమాదంలో వ్యక్తి మరణించిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి మూసేయడం, నెల రెండు నెలలు గడిచిన వెంటనే మళ్ళీ ఓపెన్ చేయడం, ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారింది. భారీకేడ్ల తో మూసివేసిన ఈ ప్రాంతాన్ని తిరిగి ఓపెన్ చేయాల్సిన అవసరం ఎవరికీ వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారి అధికారులను అడగగా గతంలో ఎస్సై మూసివేయమని సూచించిన నేపథ్యంలో అందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని త్వరలోనే మూసి వేస్తామని అధికారులు తెలపడం గమనార్హం. ఇప్పటికైనా రహదారిపై ప్రమాదగంటికలు మోగకముందే ఈ మత్యుకుహారాన్ని వెంటనే మూసివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



11న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె రాధాదేవి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఇందులో కక్షిదారులు వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. రాధాదేవి విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాధాదేవి మాట్లాడుతూ శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను వరంగల్ జిల్లా కోర్టు, నర్సంపేట కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు భూ తగాదాలు, మోటార్ వెహికిల్ రోడ్డు ప్రమాదాలు, వివాహ మరియు కుటుంబ తగాదాలు, బ్యాంకు, చెక్ బౌన్స్, విద్యుత్, చిట్‌ఫండ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కేసులు, విద్యుత్ చోరీ, వినియోగదారుల ఫోరమ్, ట్రాఫిక్ ఈ చాలన్ కేసులు రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించడానికి సిద్ధంగా వున్నామన్నారు. ఇప్పటి వరకు మన వరంగల్ జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1,155 పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. వీటిలో 255 క్రిమినల్, 65 ఎన్ఐ యాక్ట్, 112, ఎంఎసిటి, 109 వివాహ సంబంధిత కేసులు, 10 ల్యాండ్ అక్విజేషన్ కేసులు, 602 ఇతర సివిల్ కేసులు, 2 విద్యుత్, వాటర్ బిల్ కేసులు , ప్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు 2016, బిఎస్ఎన్ఎల్ కేసులు 114 వున్నాయన్నారు. ఈ కేసులను పరిష్కరించడానికి వరంగల్ జిల్లాలో ఐదు, నర్సంపేటలో రెండు బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. హన్మకొండ జిల్లా న్యాయమూర్తి ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇప్పటి వరకు మన హన్మకొండ జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌లో గుర్తించబడిన కేసులలో మొత్తం 425 పెండింగ్ కేసులను పరిష్కరించడానికి 425 మంది కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ కేసులను పరిష్కరించుకోవడానికి 7 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హన్మకొండ జిల్లాలో 6, పరకాలలో ఒక బెంచీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.




స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం స్థలం పరిశీలన

- జిల్లా క్రీడల అధికారినీ బుర్ర సునీత, జడ్పిటిసి గొర్రె సాగర్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి క్రీడల జిల్లా అధికారిని బుర్ర సునీత, చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్ బుధవారం మండల అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువత కోసం గ్రామాల్లో మరుగున పడ్డ క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న క్రీడా కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో రామయ్య, ఆర్ఐ రాజు, సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, కోఆప్షన్ సభ్యులు ఎండీ రాజమహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



10వ తరగతి టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా జరిగే పదవ తరగతి టాలెంట్ టెస్టును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ ఎస్ రామ్‌కుమార్‌తో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమస్యలపై నిరంతర పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేలా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న వార్షిక పరీక్షకు ఈ టెస్ట్ దోహదపడుతుందని, జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యా సంస్థల యజమాన్యం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, విష్ణు, విజయ్, తరుణ్ తదితరుల పాల్గొన్నారు.

మల్లూరువాగు ప్రాజెక్టు మెయిన్ కెనాల్‌కు గండి

- మెయింటెనెన్స్ లేక రైతులకు వెతలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరువాగు మధ్యతరహా ప్రాజెక్టు ప్రధాన కుడి కాలువకు డి వన్ ప్రాంతంలో గండిపడి ప్రాజెక్టులోని నీరు వథాగా పోతోంది. ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు సామర్థ్యం మేరకు నిండు కుండలా మారి మత్తడి పడింది. దీంతో ప్రాజెక్టు కుడి, ఎడమ ప్రధాన కాలువలతో పాటు డి వన్, డి టూ కాలువలు నిండా పారుతూ ఆయకట్టులోని సుమారు పది వేల ఎకరాలకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందుతుంది. సంబంధిత ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టు కాలవలను మెయింటెనెన్స్ చేయకపోవడం వారి



పర్యవేక్షణ లేక పోవడంతో ప్రధాన కాలువలకు అక్కడక్కడా గండ్లు పడి సాగునీరు వధాగా పోతూన్నాయని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. కుడి కాలువ డి వన్ ప్రాంతంలో గండి పడి సాగు నీరంతా వధాగా పోతుందని దీంతో పూడరెడుపల్లి, నర్సింహాసాగర్, శనిగకుంట, వాగొడ్డుగూడెం, లక్ష్మీనర్సాపురం, రాజుపేట తదితర గ్రామాలకు చెందిన సుమారు 3 వేల ఎకరాలకు రబీ వరి పంటలతోపాటు మిర్చీ, పత్తి వంటి మెట్ట పంటలకు సాగు నీరు అందకుండా పోతుందని రైతులు వాపోయారు. 20 రోజులుగా విషయాన్నిఇరిగేషన్ అధికారులకు తెలిపినా స్పందించకపోవడంతో బుదవారం ఆయకట్టు రైతులు ప్రాజెక్టు ప్రధాన కాలువ గండి పడ్డ ప్రాంతంతో జేసీబీల సహాయంతో తాత్కాలిక మరమ్మత్తులు చేసుకున్నట్లు తెలిపారు. అధికారుల పర్యవేక్షణ కాలువల మరమ్మత్తులు చేయకనే ప్రధాన కాలువకు గండ్లు పడుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్థానికంగా ఉండి రైతులకు రెండు పంటలకు సాగునీరుందించాలని డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నిరసనలు

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన కేటాయింపులు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఒకేషనల్ కళాశాల ఎదుట విద్యార్థులు రాష్ట్ర బడ్జెట్‌పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. పాఠశాలలు, కళాశాలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కేజీటూపీజీ విద్య అందిస్తున్నామని గొప్పలు చెబుకుంటున్నా ఆచరణలో అందుకు విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్ రూ.2,90,396 లక్షల కోట్లలో కేవలం రూ.19,093 కోట్ల కేటాయింపులకే (6.57శాతం) పరిమితం చేయడం విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి ఎంటో అర్థమౌతుందన్నారు. పాఠశాల విద్యాశాఖకు కేవలం రూ. 16,092 కోట్లు(5.54శాతం) ఉన్నత విద్యకు రూ.3001 కోట్లు (1శాతం) కేటాయించారని అన్నారు. మొత్తం బడ్జెట్ రూ.2,90,396 కోట్లలో కనీసం 10శాతం నిధులు కూడా కేటాయించ



లేదన్నారు. చాలీచాలని నిధుల కేటాయింపుతో ప్రభుత్వ విద్యారంగం ఏవిధంగా కొనసాగుతుందన్నారు. మరో వైపు యూనివర్సిటీలో ఉద్యోగులకు సరిపడా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేటాయించిన నిధుల్లో నుంచి పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టిన దాఖలాలు లేవన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్‌లు చెల్లించక పెండింగ్‌లో ఉండిపోయయన్నారు. ఇప్పటికైన వెంటనే ప్రభుత్వం విద్యారంగానికి నిధుల కేటాయింపుల్లో ప్రాధన్యతనివ్వాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ మౌనిక, రమ్య, సంగీత, మౌనిక రాజు, శ్రీనివాస్ కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో...

మట్టెవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ యువతకు అన్యాయం చేసేలా ఉన్నాయని డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి మండిపడ్డారు. ప్రభుత్వాల బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయుడు పంపు జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి ఎప్పటిలాగే బడ్జెట్‌లో ఆరకొర నిధుల కేటాయింపులు చేశారని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లోనూ తక్కువ నిధుల కేటాయింపుతో అన్యాయం జరిగిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృత హామీ నెరవేర్చకుండా బడ్జెట్ కేటాయింపులు చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ఉద్యోగాల కోసం 28 లక్షల40 వేల మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలకు పట్టిన గతే బీజేపీ, బీఆర్ఎస్‌లకు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొక్క చరణ్, బేతి రాజేష్, దుడుం రాజేష్, నరసింహ రాజు, నవీన్, అనూష, రజియా, పూజ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల ఆక్రమణలు నియంత్రించాలి : పోడు సాగుదారులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పోడు భూముల ఆక్రమణలు నియంత్రించి, పోడు భూమిని అందరికీ సమానంగా పంచాలని పోడు సాగుదారులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన పోడు సాగుదారులు తమకు న్యాయం చేయాలంటూ తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతిక సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన 630 సర్వే నెంబర్‌లో 100 మంది రైతులకు పైగా సుమారు 100 ఎకరాలకు పైబడి పోడు భూములు సాగు చేసుకుంటున్నారని, సంబంధిత ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈక్రమంలో అటవీ అధికారులు తమ భూములంటూ సాగులోకి రాకుండా అడ్డుకున్నారని



వాపోయారు. సదరు భూమిలో సుమారు 12 ఎకరాలు అప్పటి సర్పంచ్ తాటి రమణ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆయన కుటుంబ సభ్యుల పేరిట పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. రెవెన్యూ భూమి అసైన్డ్ భూమిని ఎలా పట్టా ఇచ్చారని తాసిల్దారును ప్రశ్నించారు. సమాచార హక్కు చట్టం కింద అసైన్డ్ కమిటీ తీర్మానం ఉన్నది లేనిది తమకు అందించాలని దరఖాస్తు చేసుకోగా వారం రోజుల్లో నివేదిక ఇస్తామని తహసిల్దార్ చెప్పినట్టు వెల్లడించారు. ఈ విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. కాగా సర్వే చేయించేంత వరకు సంయమనం పాటించాలని తాహసిల్దార్ అల్లం రాజకుమార్ సూచించారు. కాగా తమకు న్యాయం జరగకపోతే సంబంధిత భూమిలో గుడిసెలు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. చల్వాయి పోడు సాగుదారులు పిట్టల లక్ష్మి, దయ్యప్ప సరూప, ఊర పెద్ది స్వర్ణలత, గుండ్ల లక్ష్మి, గుంటి కళ్యాణి, భవాని రాధా లక్ష్మి సమ్మక్క నరసింహులు రజనీకర్ గట్టు బాబు సాంబయ్య నరసయ్య సోమయ్య రాము 50 మందికి పైగా రైతులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య చేధనకు తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా ఉత్పత్తి, రవాణాలలో వెనుకబడి ఉన్నందున ఆర్థిక సంవత్సరం లక్ష్య చేధనకు తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డైరెక్టర్లు ఎస్ వి కే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి. వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)లు అధికారులను ఆదేశించారు. డైరెక్టర్లుగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా భూపాలపల్లి ఏరియాకు వచ్చిన డైరెక్టర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డిలను ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ ఎస్. కవీంద్ర ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో ఆయా గనుల ఏజెంట్లు, మేనేజర్లు, ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియాలను కేటికే ఓ సీ 2, 3 గనుల బొగ్గు నిక్షేపాలు తెలిపే ప్లాన్ లను పరిశీలించారు. అనంతరం ఓపెన్ కాస్ట్ గనుల వ్యూ పాయింట్ల వద్దకు వెళ్లి గనులను పరిశీలించి వారు



మాట్లాడారు. ఏరియా ఉత్పత్తి పెంచడానికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని కోరారు. ఉద్యోగుల గైర్హాజరు శాతం తగ్గించాలని సూచించారు. కేటికే ఓసి త్రీ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏజీఎంలు ఎస్ రామలింగం, ఎస్ జోతి, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ ఎన్వి రావు, ఓసి-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, డీజీఎం (సివిల్) సత్యనారాయణ, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, ఏరియా సర్వే అధికారి రాజగోపాల్ గని



మేనేజర్లు పాల్గొన్నారు.

డైరెక్టర్లకు కేఎల్పీ అధికారుల సన్మానం

డైరెక్టర్లుగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా భూపాలపల్లి ఏరియా కే టి కే ఓ సి -3 గని పరిశీలనకు వచ్చిన ఎస్ వి కే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)ని గని అధికారులు ఘనంగా సత్కరించారు. కేటికే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ భాను ప్రసాద్, గని మేనేజర్ లు రాంబాబు, శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ విశ్వనాథ్, ఇతర గని అధికారులు డైరెక్టర్లను సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో, పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.

విలేకరికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శ



నవతెలంగాణ-మల్హర్‌రావు

అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మంథని సీనియర్ రిపోర్టర్ కోమురోజు మారుతిని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు బుధవారం పరామర్శించారు. అధైర్య పడొద్దని, కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

కుట్టు మిషన్ శిక్షణా శిబిరం ప్రారంభం : ఎంపీపీ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మహిళలకు ఉపాది కల్పించడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నాబార్డు ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు అన్నారు. నాబార్డు సౌజన్యంతో మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడ్ ఉచిత శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్యతో కలిసి బుధవారం ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వశక్తి గ్రూపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- ఎంఎస్‌పీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

మహాజన సోషలిస్ట్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద కుమార్ కోరారు. బుధ వారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని పట్టణ కేంద్రానికి చెందిన వైనాల శోభన్ బాబు పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం 15వ వార్డు కమిటీని ఏకగ్రీ వంగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా పల్లెర్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పసుల కుమార్, కార్యదర్శిగా ఆలేటి కుమార్, బీసీ రజక సహాయ కార్యదర్శి శివరాత్రి వెంకటేష్, వడ్డెర బీసీ సంయుక్త కార్యదర్శి బండారి కార్తీక్, కోశాధికారి సదిరం రాజు, ప్రచార కార్యదర్శి పెద్ద రవి, ముఖ్య సలహా దారులు వంటేరు సమ్మయ్య, మంద స్వామి, రేణి కుంట్ల డేవిడ్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్ర మౌళి, జిల్లా కన్వీనర్ గట్ల రాజయ్య, జిల్లా కో కన్వీనర్ నోముల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి, మండల కన్వీనర్ అంతడుపుల సురేష్, పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలను డీఎంహెచ్‌ఓ పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల



మండలం లోని జూకల్, గోపాలపురం కంటి వెలుగు శిబిరాలను బుధవారం డీఎంహెచ్‌ఓ శ్రీరామ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ..... కంటి వెలుగు శిబి రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పరీక్షల కోసం వచ్చిన వారిని వైద్యులు పరీక్షించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వైద్యులు మౌనిక, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

రాపల్లి కోటలో కంటి వెలుగు ప్రారంభం



మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచి రాజక్క సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, డాక్టర్ జగదీష్, సూపర్వైజర్ మసుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు అండగా పుట్ట లింగమ్మ ట్రస్ట్

- సర్పంచ్ శ్రీపతి బాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

పరీక్షలు సమీపిస్తున్న సమయంలో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జీ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో పుట్టలింగమ్మ ట్రస్టు ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ 5 సంవత్సరాలు కష్టపడి చదివితే 50 సంవత్సరాలు సంతోషంగా ఉంటారని అన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.20వేలు అందిస్తామన అన్నారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు అందిం చారు. బీఆర్ఎస్ మహిళ నియోజక వర్గం ఇన్‌చార్జి కేదారి గీత బాయి మాట్లాడుతూ... పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా పుట్ట మధు బహత్తర కార్యక్రమం చేపట్టడం హర్షణీయమన్నారు. శిక్షకులు బోయిని శ్రావణ్ కుమార్, మనోజ్ కుమార్‌లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్ మాట్లాడుతూ... విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేసిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు కతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, యూత్ అధ్యక్షులు అలింఖాన్, సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్, పెండ్యాల మనోహర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ధబ్బెట రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు రేవెల్లి రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు వారికే కేటాయించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణికుంట్ల మహేష్

నవతెలంగాణ-భూపాలపల్లి



జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు వారికే కేటా యించాలని ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకో వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణి కుంట్ల మహేష్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరవధిక దీక్షలు బుధవారం ఏడో రోజు కొన సాగాయి. ఈ సందర్భంగా జర్నలిస్టుల దీక్షకు సంఘీ భావం తెలిపి ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని పుల్లూరి రామయ్యపల్లి శివారు సర్వే నెంబర్-141లో 50మంది జర్నలిస్టులకు 2013లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టాలు ఇచ్చా రని తెలిపారు. కానీ, కలెక్టర్ పట్టాలను రద్దుచేస్తూ నోటీసులు ఇవ్వడం సరైంది కాదన్నారు. జర్నలిస్టులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బోరు కూడా వేశారని విద్యుత్ మీటర్లు కూడా అమర్చారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయం ముందు 80 ఫీట్ల రోడ్డును వదిలి ఇళ్ల స్థలాల్లో కొంత మంది జర్నలిస్ట్‌లు లక్షలు ఖర్చు పెట్టి ఇంటి నిర్మా ణలు చేశారని తెలిపారు. ఇప్పుడు ఉన్నట్టుండి వారి నోట్లో మట్టి కొట్టినట్టు కలెక్టర్ ఇళ్ల పట్టాలను రద్దు చే యడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పట్టాల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే జర్నలిస్టుల పోరాటంలో ముందుండి పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శీలపాక హరీష్, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్‌తోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.



వెటర్నరీ యూనివర్సిటీ వీసీ దంపతుల పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం వెటర్నరీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ రవీందర్ రెడ్డి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారిని ప్రధాన రాజగోపురం ముందు అర్చక స్వాములు మర్యాదపూర్వక స్వాగతం పలికి దర్శనం అనంతరం స్వామి శేష వస్త్రాలతోపాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



పోడు భూముల సమస్య పరిష్కారిస్తామన్న కేసీఆర్‌కు ఇంకా కుర్చీ దొరకడం లేదా... : బీజేపీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజకవర్గంలో పోడు భూముల సమస్యను కుర్చీ వేసుకుని పరిష్కారిస్తామన్న కేసీఆర్‌కు ఇంకా కుర్చీ దొరకడం లేదా అని బీజేపీ రాష్ట్ర నాయకులు సునిల్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం మహాదేవ్‌పూర్ మం డలం సూరారం, రాపల్లికోట, ఎనకపల్లి కృష్ణారావుపేట, అంబటిపల్లి పెద్దం పేటలో ప్రజా చైతన్య యాత్ర 4వ రోజు కొనసాగింది. గ్రామం లో జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటి ప్రచారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రోడ్ షో లో పలువురు యువకులను బీజేపీలోకి ఆహ్వానించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాటం చేయని నాయకులు నేడు ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్‌గా పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. అమెరికాలో ఉన్నత ఉద్యోగం వదులుకుని కొట్లాడి తెలంగాణ తెస్తే తనకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాత్ర ప్రముఖ్ వెన్నం పల్లి పాపయ్య , మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ,వివిధ మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్కామోహన్ రావ్, మండల ఇంచార్జ్ ఉడుముల విజయ రెడ్డి, కాటారం మండల ఇన్‌చార్జి బండం వసంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కోతలు విధించకుండా విద్యుత్ ఇవ్వాలి

- జెడ్పీటీసీ గుడాల అరుణ

నవతెలంగాణ-మహదేవపూర్



రైతులకు కోతల్లేని నిరంతర విద్యుత్ ఇవ్వాలన జెడ్పీటీసీ గుడాల అరుణ కోరారు. బుధవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని విద్యుత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదికలో ఫోరం చైర్మన్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేసి ఆమె మాట్లాడారు. పంట చేతికి వచ్చే సమయంలో కరెం టు కష్టాలు ఎదురవుతున్నాయన, కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కరెంటు కటింగ్ లేకుండా ఇవ్వాలని, ఏ సమయంలో ఇస్తారో స్పష్టం చేయాలన్నారు. చంద్రుపల్లి గోదావరి వద్ద డీటీఆర్-60కేవీ ట్రాన్స్ఫార్మర్‌ను తీసుకెళ్లి 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారని, దీంతో విద్యుత్ సరిపోవడం లేదన్నారు. వెంటనే 63కేవీ ట్రాన్స్ఫార్మర్ అమర్చాలన్నారు. కాటా రానికి మంజూరీ చేసిన ఈఆర్ఓ ఆఫీసు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. రైతులకు త్రి ఫేస్ విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా నాయకులు ప్రజాప్రతినిధులు డి నాగరాజు, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అర్చక సిబ్బంది, ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-మహదేవపూర్

ఖమ్మం డివిజన్ ఇన్‌స్పెక్టర్ సమతపై జరిగిన దురదృష్టకర సంఘటనకు నిరసనగా బుధవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాల యంలో అర్చక సిబ్బంది ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మంగపేట

ములుగు పాదయాత్రలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సెంటర్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మండల శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రగతికి చిహ్నమైన ప్రగతి భవన్‌ను గ్రెనేడ్ తో పేల్చాలంటూ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట రమేష్, మండల ఇన్‌చార్జి తుమ్మ మల్లారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి గుండేటి రాజుయాదవ్, శంకర్, హరిబాబు, నర్సింహారావు, చిట్టీమల్ల సమ్మయ్య, కటికనేని సత్యనారాయణ, అచ్చ సత్యనారాయణ, కుంట ఏడుకొండలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పే-స్కేల్ ఇస్తామనడం హర్షణీయం : సెర్ప్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ ఏడాది నుంచే డిఆర్డీఏ సెర్ప్ ఉద్యోగు లకు పెస్కెల్ ఇస్తామని మంత్రి ఎడవెల్లి దయాక ర్‌రావు ప్రకటించడం హర్షణీయమని, ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు సెర్ప్ మండలస్థాయి ఉద్యోగి ఇందారపు రవి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. వేతనాల గురించి గత ప్రభుత్వాలకు వి న్నవించినా పట్టించుకోలేదని, సెర్ప్ ఉద్యోగులకు ఏప్రిల్ నుంచే పేస్కేల్ ఇస్తామని బడ్జెట్ లో ప్రక టించడంపై ఆనందం వ్యక్తం చేశారు.



రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ : బీజేపీ గిరిజన మోర్చా

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమిలేదని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాట కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ 9 సంవత్సరాల పాలన బడ్జెట్‌లో ములుగు జిల్లాలోని గిరిజన గ్రామాలకు నేటికీ కనీస సౌకర్యాలతో పాటు రోడ్లు లేక గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలమైతే గిరిజనుల గోస చెప్పేది కాదని అన్నారు. వైద్యం కోసం గూడాల నుండి వాగులు వంకలు దాటు కుంటూ కాలినడకన సుమారు 30 కిలోమీటర్ల దూరంలోని మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటూరునాగారంలో ఐటీడీఏ ఉన్న గిరిజనుల అభివద్ధి కోసం చేసిందేమిలేదన్నారు. గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా 7.45 కోట్ల కేటాయించినా అభివృద్ధి జాడలేదని ఆ డబ్బంతా ఎక్కడికిపోతుందో చెప్పాలని నిలదీశారు. భూమిలేని గిరి జనులకు గిరిజన బంధు ద్వారా అభివృద్ధి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి బడ్జెట్లో గిరిజనాభివృద్ధికి రూపాయి కేటాయించకపోవడం దారుణమని ధ్వజ మెత్తారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలు పునిచ్చారు. మండల అధ్యక్షుడు లోడే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లే జనార్ధన్, మైనార్టీమోర్చా జిల్లా అధ్యక్షులు మహ్మద్ యాకుబ్ పాషా, నాయకులు సత్యనారాయణ, గద్దల రఘు, నరేందర్, రతన్ సింగ్, నాగుల్ మీరా, సమ్మయ్య, శక్తి కేంద్రం ఇన్చార్జులు సురేష్, రవి పాల్గొన్నారు.

బోడాయిగూడెంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా బుధవారం మండలంలోని బో డాయిగూడెం గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం గ్రామ స్తుల సమావేశంలో ఎస్సై అరుణ్ మాట్లాడారు. అడ విలోని చెట్లను నరకొద్దని, చెట్లతో అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. చెట్లను నరికితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం అనేక ఉద్యోగ నియామక ప్రకటనలు చేసిందని, అర్హత కలిగిన ఉద్యోగాలకు అప్లై చేసుకోవాలన్నారు. యువత సన్మార్గంలో నడిచి దేశ పురోగతికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ కుటుంబానికి అండగా ఉంటాం

- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన మసిక సుభాష్ కుటుంబానిక అండగా ఉంటామని ములుగు భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందిన మసిక సుభాష్ కుటుంబాన్ని పరామర్శించి సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు సహాయంగా అందించారు. ముందుగా మహేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహేష్ మృతి బాధాకరమని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న కార్మికుల వేతన పెంపు పట్ల హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠ శాలల్లో మధ్యాహ్న భోజన వంటలు చేస్తున్న మహిళ కార్మికులకు గౌరవ వేతనం రూ.వెయ్యి నుంచి మూడు వేల రూపాయలను పెంచడాన్ని హర్షిస్తూ మధ్యాహ్న బోజన కార్మిక సంఘం నాయకురాలు రజిత బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెంచిన వేతనాలతో రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 54వేలమందికిపైగా పని చేస్తు న్నారని వీరందరికి వేతనాలు పెంచుతూ జీవో 8 విడుదల చేయడంపై కార్మికుల తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.. ఇద్దరిపై కేసు

- ఎస్సై కష్ణ ప్రసాద్

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని గిద్దె ముత్తారం, అందుకు తండా గ్రామ శివారులలో పోలీసులు తనిఖీ చేపట్టారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కాలువపెల్లి ప్రాంతం మానేరు వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల ను ఆపి పరిశీలించారు. అనుమతులు లేవని తెలు సుకొని ఓనర్ కం డ్రైవర్ చిక్కుల నరేష్, పట్టేం శంకర్‌పై కేసు నమోదు చేశారు. ఇసుక ట్రాక్టర్లను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీధర్ బాబు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని చంద్రుపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజ సడవలి మాతృమూర్తి నిమ్స్ హాస్పిటల్ లో అనారో గ్యంతో చికిత్స పొందుతోంది. బుధ వారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరా మ ర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లని కోరారు. ఆయనవెంట పలువురు ఉన్నారు.



ఉర్సు ఉత్సవాలకు హాజరైన యువనాయకులు సూర్య

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి ధర్గా ఉత్సవాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు యువజన కాంగ్రెస్ నాయకుడు ధనసరి సూర్య హాజరై ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ధర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనవెంట మండల అధ్యక్షులు జయరాంరెడ్డి, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సార్ ఖాన్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, రమణక్క పేట సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, సీనియర్ నాయకులు మహమ్మద్ అష్రఫ్, చప్పిడి వెంకటేశ్వర్లు, మహమ్మద్ ఫయాజ్, కన్నయ్య, కొమరం బాలన్న, వీర్ల రఘునాథ శ్రీను, పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు చంద వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కోరారు. బుధవారం బీఆర్ ఎస్ ప్రజాప్రతినిదులకు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. అనంతరం డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్ , జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బీఆర్ఎస్ మహిళ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి కెదారి గీతబాయి, సీనియర్ మహిళా నాయకురాలు కుంభం పద్మ, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య సోషల్ మీడియా ఇన్‌చార్జి దబ్బేట రవీందర్, బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు రేవెళ్ళి రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు సమ్మయ్య సదాశ్శివ, మోహన్, శ్రిగోధా, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు వేణుపై కఠిన చర్యలు తీసుకోవాలి

- నల్ల బ్యాడ్జీలు ధరించి మేడారం ఎండోమెంట్ సిబ్బంది నిరసన

నవతెలంగాణ -తాడ్వాయి



ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, ఎంపీపీ భర్త బెల్లం వేణుపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడారం ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్లు బాలకృష్ణ, జగదీష్, సిబ్బంది డిమాండ్ చేశారు. బుధవారం మేడారం వనదేవతల సన్నిధిలో ఎండోమెంట్ ఆవ రణలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఎండోమెంట్ సహాయ కమిషన్ కార్యా లయంలో విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ సమత పై దాడి చేసిన ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు బెల్లం వేణు పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. ఖమ్మం జిల్లా ఎండోమెంట్ సహాయ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న సమత పై అకార ణంగా దాడి చేసిన వేణుపై చర్యలు తీసుకుని సమ తకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ మధు, ఎండోమెంట్ సిబ్బంది లక్ష్మి, సంపత్, శ్యామ్, నారాయణ మాదిరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వరం లోని పలు సమస్యలు, అంశాలపై బుధవారం కలెక్టర్ భవేష్ మిశ్రాను సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి వార్డు సభ్యులు లేతకరి రవి, గోర శ్రీకాంత్, మాచర్ల సత్యనారాయణ, మంగాయి లక్ష్మి, పిట్టల సోని కలిసి లిఖితపూర్వకంగా లేఖ అందజేశారు. గతంలో ము ఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వర దేవస్థానానికి రూ.25 కోట్లు కేటాయించగా కాళేశ్వరంలో ప్రధాన రహదారి, రోడ్డుకిరువైపులా సైడ్ కాల్వలకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ.కోటి20లక్షలు కేటాయించారన్నారు. కాంట్రాక్టర్ కొంత వరకే పనులు చేసి వదిలివేశాడని, సంబం ధిత పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పలబోర్ రైతు వేదిక వద్ద గల సర్వే నెంబర్-51, పూస్కుపల్లి శివారులోని 5ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా ప్రభుత్వ అవసరాలకు కేటాయించా లన్నారు. మంగలి కుంట-కన్నెపల్లి వయా మదున పోచమ్మ నుంచి నక్షకు ఉన్న 33 ఫీట్ల రహదారి లేదని, సర్వే చేసి రోడ్డును ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

చాలా కాలం నుండి మరుగున పడిన పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం బుధవారం ప్రారంభమై ఈనెల 11 వరకు కొనసాగే లోక్అదాలత్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై డి.దేవేందర్ తెలిపారు. కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిన్న చిన్న యాక్సిడెంట్ కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, భార్య భర్తల వరకట్నంకు సంబంధించిన కేసులు ఫిర్యాదుదారుని సంబంధించిన ఏదైనా వస్తువులను డ్యామేజ్ చేసిన అనగా నష్టపరిచిన కేసులుగాని దరఖాస్తు పెట్టిన ఫిర్యాదుదారులు రాజీ పడినచో నేరస్తులపై ఉన్న కేసులు కొట్టివేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి కేసులలో రాజీపడిన, రాజీ పడాలనుకునే వారు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో కోర్టులో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 7901137534, 9492556204 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు, డీసీపీ ట్రాఫిక్ పుష్పరెడ్డి ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ ఎ.మధుసూదన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ రవికుమార్ బుధవారం కేయూ జంక్షన్‌లో వాహదరులకు జీబ్రా క్రాసింగ్‌లైన్, పెడస్ట్రియన్ లైన్ గురించి అవగాహనా కల్పించారు. ఇక నుండి వాహనదారులు తమ వాహనాలను జీబ్రా లైన్, పెడస్ట్రియన్ లైన్‌క్రాస్ చేసి వాహనాలను నిలిపినచో కేసులు పెట్టుతాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో జిల్లాకు మొండి చేయి

నవతెలంగాణ-కాశిబుగ్గ



అసెంబ్లీలో 2023-24 సంవత్సరానికి గాను భారీగానే బడ్జెట్ ప్రవేశపెట్టిన జిల్లాకు మాత్రం ఒరిగిందేమీలేదని టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ అయూబ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో రెండు జిల్లా కేంద్రాలు ఉన్న అభివృద్ధి నిధుల ఊసే లేదని, గతంలో ప్రకటించిన హెల్త్ సిటీ నిధులను మరోసారి బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం గమనార్హమన్నారు. జిల్లా నుంచి ఒక మంత్రి, ఐదుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న అభివద్ధి పనులకు నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. మూటలు చూపిస్తూ గాలి మాటలు చెప్పి ప్రజలను పక్కదారి పట్టించేలా బడ్జెట్ ఉందన్నారు. విద్య రంగానికి అరాకొర నిధులు కేటాయించారని, బడ్జెట్లో రైతులకు మొండి చేయి చూపించారని అన్నారు.

చర్లపల్లి పాఠశాలను సందర్శించిన ఎన్ఆర్ఐ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎన్నారై పబ్బు స్నేహన్స్ సందర్శించారు. ప్రాథమిక పాఠశాల స్థల దాత పబ్బు వీరయ్య మన వడు పబ్బుస్నేహన్స్ అమెరికాలోని తాకేడ ఫార్మసిస్ కంపెనీలో మెటీరియల్ క్వాలిఫికేషన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఇతను హనుమకొండలోని బంధువుల వివాహానికి హాజరై తనతాత పబ్బు వీరయ్యతో స్నేహన్స్ అతని తల్లి పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. మనఊరు-మనబడి పనుల గురించి హెచ్ఎం అచ్చసుదర్శన్ అతనికి వివరించారు. స్నేహన్స్ మాట్లాడుతూ ప్రభుత్వంచేపట్టిన మనఊరు-మనబడి కార్యక్రమం చాలా బాగుందని పేదపిల్లలు చదివే పాఠశాలను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దు తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో తనవంతు సహాయ సహ కారాలు ఈ పాంశాలకు అందిస్తానన్నారు. అనంతరం హెచ్ఎం అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయ బృందం స్నేహన్స్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీ దేవి,మోడెంసుకన్య, బాబురావు, స్థలదాత పబ్బు వీరయ్య పాల్గొన్నారు.

డెంగ్యూ, మలేరియాను అరికట్టాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ 54 డివిజన్ జంగభద్ర నగర్ హనుమాన్ నగర్ కాకతీయ యూనివర్సిటీమెయిన్ రోడ్డు అర్బన్ మలేరియా బయాలజిస్ట్ మాధవరెడ్డి పిలుపు మేరకు హెల్త్ ఇన్స్పెక్టర్ బాలభద్ర రవి, హెల్త్ అసిస్టెంట్ సింగారపు స్వామి గ్యాంగ్‌వర్క్ అర్బన్ మలేరియా అధ్యక్షుడు నద్దు నూరి రాజేష్‌కన్నా, అర్బన్ మలేరియా సిబ్బంది డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ బోదకాలు వంటి వ్యాధులు రాకుండా అర్బన్ మలేరియా సిబ్బంది పంపు వర్క్ పిచికారి చేయించారు. టేమోపాస్ బావిలా వేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఉమేందర్, రమేష్, బొక్క కుమార్, క్రాంతికుమార్, నర్సయ్య, రాజు, వీరయ్య, అనిల్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-దామెర

దామెర మండలం తక్కలపాడులో రూ.40 లక్షల విలువగల సీసీరోడ్డు పనులను సర్పంచ్ బింగి రాజేందర్, ఎంపీటీసీ దుబాసి శ్రీలత రాధాకృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూగ్రామంలోని అంతర్గత రోడ్లకు నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ. దళిత బంధు చైర్మన్ కృష్ణమూర్తి, దాడిమల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ బొల్లురాజు, గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి,దాడిరమేష్, రాజకుమార్, కోటి,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీనగర్‌లో 'కంటి వెలుగు'

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని శ్రీ నగర్ లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని రైతువేధిక లో యంపీపీ కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.కంటి వెలుగు మీ ఇంటికి వెలుగుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్‌సభ్యులు మహ్మద్ సర్వర్, యంపీటీసీ మోహన్ రావు, సర్పంచ్ సుబ్బారావు,వైద్యులు, సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం సమైఖ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.30వేల విలువ కలిగిన టై, బెల్టులు,ఐ.డి కార్డులు, సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడారు విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలు పొందాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ అడ్వైజర్ త్రిలోక్ మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్నిరంగాల్లో ముందుండాలని, చదువుకోవడం ద్వారనే పేదరికాన్ని నిర్మూలించుకోవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాధవి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఉష, కల్పన, శిరీష, విజయభారతి, దేవీన పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత


నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 18న మహాశివరాత్రి పండుగ పురస్కరించుకుని ఆర్టీసీ వరంగల్ రీజియన్ ప్రత్యేక బస్సులు నడుపుతుందని వరంగల్ రీజియన్ మేనేజర్ శ్రీలత అన్నారు. వరంగల్ రీజియన్ నుండి 123 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని. హనుమకొండ బస్‌స్టేషన్ నుండి వివిధ పుణ్యక్షేత్రాలకు ఈనెల 17 నుండి 19 వరకు సాధారణ టికెట్ ధరలకే బస్సుల టికెట్లు ఉంటాయని అన్నారు. వీటిలో పాలకుర్తికి 15 బస్సులు, కాళేశ్వరంకు 20 బస్సులు, రామప్పకు 10 బస్సులు,వేములవాడకు 25బస్సులు ,మెట్టుగుట్టకు మూడు బస్సులు, కొమురవెల్లికి 35 బస్సులు నడుస్తాయని చెప్పారు .అలాగే భక్తుల రద్దీ ఎక్కువ ఉంటే వాటికి అనుగుణంగా అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒకవేళ 30 మంది ప్రయాణికులు ఒకే చోట ఉంటే వారి ఇంటి వద్దకే బస్సు పంపుతామని తెలిపారు. బస్సుల వివరాల కొరకు హనుమకొండ బస్‌స్టేషన్ నెంబర్ 99, 59, 226, 056 వరంగల్ బస్‌స్టేషన్ నెంబర్ 99 592 26057కు సంప్రదించాలని భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతీ కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-ఆత్మకూర్

పార్టీలకతీతంగా గ్రామంలోని ప్రతికుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు అన్నారు. మండలంలోని అగ్రంపహాడ్‌లో గుల్లపల్లి వెంకటలక్ష్మి (101)బుధవారం మృతిచెందగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంచ బుచ్చిరెడ్డి, జాతర చైర్మన్ రాజన్న, కత్తెరశాల మల్లేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం సాంబయ్య కల్లెపు రాజు, మాటేటి మహేందర్, మాదాసి ప్రభాకర్, మడిపెల్లి మల్లేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్




నవతెలంగాణ-నల్లబెల్లి

భూ సమస్యలపై రైతుల దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని వరంగల్ కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మండలంలో పర్య టన చేసి రైతుల భూసమస్యలు తెలుసుకుంటామన్నారు. మండలంలోని కన్నరావుపేటలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు హాజరైన కలెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ కోట శ్రీవత్స రైతుల దరఖా స్తులను పరిశీలించి భూ సమస్యలను తెలుసుకొని రైతులతో మాట్లాడి పాత పట్టాదారు పాసు పుస్తకా లను పరిశీలించి గతంలో చేసిన సర్వే వివరాలు పరిశీలిస్తూ మిగులు పట్టాలు చూసి సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.మండల కేంద్రంలోని కంటివెలుగు కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేపట్టి అందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని అవసరమైన వారికి అద్దాలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మనఊరి-మన బడి పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ మహేందర్, తహశీల్దార్ దూలం మంజుల, ఎంపీడీవో విజయ్ కుమార్, జిల్లా అధికారులు, సర్పంచ్‌లు తంగెళ్లనిర్మల, నానబోయిన రాజారాం, పాఠశాలల నోడల్ ఆఫీసర్ ఏ రామస్వామి, వైద్యసిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : ఎం.చుక్కయ్య



ఎంఎన్‌నగర్ ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కాజీపేట

గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య అన్నారు. కాజీపేట మండలం మడికొండ ఎంఎన్‌నగర్‌లోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంచినీటి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయగా ప్రారంభ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎం.చుక్కయ్య హాజరై వాటర్ ట్యాంక్‌ని ప్రారంభించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎంఎన్‌నగర్ గుడిసె వాసులు కనీస వసతులు లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని, గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలు, ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వందలాది మంది ప్రజలు గుడిసెలలో నివసిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ప్రతి ఇంటికి మంచి నీరు అందించేలా పైప్లైన్ ఏర్పాటుచేసి, సైడ్ డ్రైనేజీ, రోడ్లు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తొట్టె మల్లేశం, సంటి రవి, కాలనీవాసులు కట్టయ్య, కట్కూరి కుమార్, పాలయ్య, ఎల్లన్న, కస్తూరి, రాజు, ప్రసాద్, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి : ఏఐకేఎస్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏఐకేఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు జుర్రు సంపత్ డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తకొండ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం నిరసన తెలిపారు ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ వేళా పాలాలేని త్రీఫేస్ విద్యుత్ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వం చెపుతున్నట్లుగా 24గంటల నాణ్యమైన విద్యుత్తును రైతులకు అందించాలన్నారు. గృహ వినియోగ చార్జీలు పెంచడం వల్ల పేదల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 100 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ అందడం లేదన్నారు. ఏసీడీ చార్జీలు ప్రవేశపెట్టడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఏసిడి చార్జీలు తగ్గింపుతోపాటు గృహ వినియోగ చార్జీలు తగ్గించాల న్నారు. విద్యుత్ సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.37 వేల కోట్లు ఇవ్వాలన్నారు కార్పొరేట్ సంస్థల వద్ద ఉన్న పెండింగ్ బిల్లులను తక్షణమే వసూలు చేయాలనీ డిమాండ్ చేశారు. అనంతరం ఏఈకి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు మాసని స్వరూప నాయకులు నీల బీరయ్య, సుందర్ లాల్, పోతిరెడ్డి లచ్చవ్వ, బుర్ర రాజశ్రీ, నీలం కొమురయ్య, శారద, ఎండి కాజా తదితరులు పాల్గొన్నారు.



అన్నారం షరీఫ్ దర్గాలో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్ హజ్రత్ సయ్యద్ యాకుబ్‌షావలి దర్గాలో మంగళవారం రాత్రి నుండి ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉర్సు గంధం ఉత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉర్సు,గంధం సమర్పించారు. గురువారం నిర్వహించనున్న దీపారాధన,ఖవ్వాలి,మహాఅన్నదానం కార్య క్రమాలు ఘనంగా చేపట్టనున్నట్లు దర్గావక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ రియాజ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్ర దం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ లునావత్ కమల, జెడ్పీటీసీ బానోతు సింగులాల్, మాజీజెడ్పీటీసీలు మేడిశెట్టి రాములు, పంతులునాయక్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీకో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్, సర్పంచ్ యశోద, బాబు, ముజావర్లు, ముస్లీం మతపెద్దలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద దళితులకు భూమి కేటాయించి రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్, వరంగల్ పార్లమెంటు నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలిసి దళితుల భూముల విషయమై కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌చేసిన వాగ్దానం ప్రకారం హనుమకొండ జిల్లా భూమిలేని ఎస్సీ కుటుంబాల అందరికీ, మొత్తానికి భూమిలేని వారి నుండి మొదలుకొని అరకొర భూమి ఉన్న వారి వరకు సరి అగు సర్వే విధానంతో భూములను ఇష్యు చేయాలని కలెక్టర్‌కోరారు. ఎస్సీ కుటుంబాల ప్రైవేటు భూములను అసైన్డ్ భూములను సైతం కబ్జాదారుల కబంధ హస్తాల నుండి పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములను వివిధ రకాలుగా స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, పట్టణ, పల్లె ప్రకతి వనాలు తదితర పేర్లతో తప్పు తోవలో కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా మరల్చుతోంది వీటిని తగు చర్యలు తీసుకొని వారించాలని కోరగా సానుకూలంగా స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలేని నిరుపేదలకు భూములు అందిస్తామని దళితుల భూములు కబ్జాచేస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన కలెక్టర్ ధన్యవాదాలు అని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె మహేందర్, కిరణ్, మహేష్, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం

నవతెలంగాణ-సుబేదారి

దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జే ఈ ఈ మెయిన్ 2023 సెషన్‌వన్ మంగళవారం వెలువడిన ఫలితాలలో ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయస్థాయిలో ఎస్ఆర్ విజయ పతాకాన్ని మరోసారి ఎగురవేశారు. కళాశాల యాజమాన్యం ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి ,సంతోష్ రెడ్డి భవిష్యత్తులో మరింత అత్యుత్తమ మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర , జాతీయ 2023 సెషన్ వన్ ప్రవేశ పరీక్షలలో ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన పి.నర్మదా 99.96 శాతం, మణిదీప్ రెడ్డి 99.96 శాతం, జి సాత్విక్ 99.95శాతం సాధించిఎస్సార్ కీర్తిప్రతిష్టను జాతీయస్థాయిలో నిలబెట్టారు. జాతీయ స్థాయిలో వరుసగా 99.87శాతం, 99.87 శాతం, 99.84 శాతం, 99.79 శాతం ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన 26 విద్యార్థులుపైగా 99శాతం లైన్‌ను సాధించారు. వారిలో దీక్షిత్‌రెడ్డి, హర్షిత్ రెడ్డి, సోనిక, సహర్స్, కృష్ణ,షేక్ అబ్దుల్ సమీర్, శివరాజ మల్లిక్, రంజిత్ రెడ్డి ,రాజేశ్వరి, శ్రావణ్ కుమార్ విద్యార్థులు సాధించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర జాతీయ స్థాయిలో పోటీ పరీ క్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని వారు తెలిపారు.

108లో ఈఎంటీ, పైలెట్ ఉద్యోగ అవకాశాలు

సుబేదారి : 108 వాహనాలపై అత్యవస సేవలందించడానికి ఈఎంటీ, పైలట్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి.శివకుమార్ బుధవారం తెలిపారు. ఈఎంటీ ఉద్యోగానికి సైన్స్ గ్రూప్లో డిగ్రీ (డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ(పీసీబీ), బీఎస్సీనర్సింగ్, జీఎస్ఎం, బీ ఫార్మా డీ ఫార్మాతో పాటు ఇతర పారామెడికల్ కోర్సు) చేసిన 30 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఎం పికైన వారికి ట్రైనింగ్ శిక్షణ కాలం 60 రోజులు ఉంటుందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి శిక్షణ ప్రారంభమవుతాయన్నారు. పైలట్ డ్రైవర్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, 30ఏళ్లలోపు ఉన్నవారు అర్హులన్నారు. శిక్షణ కాలం 10 రోజులు ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 9న హన్మకొండ కలెక్టరేట్‌లోని 108 జిల్లా కార్యాలయంలో, వివరాలకు 9121108726, 7330969751 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

బీఎస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్ రెండవ విడత ప్రవేశాలు

మట్టెవాడ : బీఎస్సీ అలాయిడ్ హెల్త్ సైన్సెస్ డిగ్రీ కోర్సుల్లో ఈనెల 9 నుండి 11 వరకు రెండవవిడత వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం బుధవారం ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11న మధ్యాహ్నం 3 గంటల వరకు అర్హులైన అభ్యర్థులు కళాశాలల వారీగా ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. మెరిట్ జాబితా ఆదేవిధంగా కళాశాల వారిగా సీట్ల వివరాలను వెబ్సైట్ లో చూసుకోవచ్చు. మరింత సమాచారానికి www.knruhs. telangana. gov.in వెబ్ సైట్లో సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఏసీడీ రద్దు చేయాల్సిందే

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు టీ.వెంకట్రాములు

నవతెలంగాణ-హన్మకొండ



రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను వివిధ కారణాలతో పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపడమే కాకుండా అదనంగా కరెంటును వినియోగిస్తున్నారనే సాకుతో ఏసిడి పేరుతో ఉత్తర డిస్కం ప్రజలపై మరింత భారాన్ని మోపడాన్ని వివిధ రాజకీయపార్టీలు,ప్రజాసంఘాలు, వినియోగదారుల నుండి వచ్చిన వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ ఏసిడి వసూల్‌ను వాయిదా వేయాలని ఉత్తర డిస్కం అధికారులను ఆదేశించడం స్వాగతించదగినదని సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వాయిదా వేయడమే కాకుండా మొత్తానికి ఏసిడి రద్దు చేయాలన్నారు. ఇప్పటికీ కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలుఅంతులేకుండా పెరిగిపేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడతుంటే ఏ సి డి పేరుతో విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడం ఏమాత్రం సరైనది కాదన్నారు. ఈ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేనిచో ప్రజల నుండి నిరసనను ఎదుర్కోవాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు .

పోలీస్ స్టేషన్‌కు మంచాల బహుకరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో ఇటీవల నూతనంగా ఏర్పడిన ఏనుమాముల పోలీస్ స్టేషన్‌కు బుధవారంసుందర య్య నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగం రాజు మంచాలను బహుకరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణకు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు తన వంతు సహాయంగా తన తల్లిదండ్రులు జంగం ఉప్పలయ్య-వీరలక్ష్మిలజ్ఞాపకార్థం మంచాలను బహుకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మంతిని పథ్వీరాజ్, మండల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర సందర్శన



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని ఇంద్రానగ ర్ గ్రామం శ్రీ చైతన్య విద్యార్థులు గోపాల్పూర్ గ్రామంలో, ఉన్న వ్య వసాయ క్షేత్రాలను సందర్శించి రైతుల పరిస్థితులను తెల్సుకున్నా రు. ఏ కాలంలో ఏ పంటలు వే స్తారు అని అని రైతులను అడిగి తెలుసుకున్నారు . పాఠశాల యజమాన్యం విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం కల్పించారు. రైతులు వివిధ రకముల పంటలు వరి, మిర్చి, మొక్కజొన్న ,అంతర్గత పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి పంటలకు వచ్చే తెగుళ్ల లకు చేసే మందుల వాడకము, కలుపు యాజమాన్య పద్ధతులు, నీటి వినియోగం తదితర విషయాలను రైతులను అడిగి విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు దేశానికి అన్నం పెట్టే రైతన్న గురించి వారు చేసే వ్యవసాయం గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించేలా, రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయాన్ని మరింత సులువుగా మార్చేలా విద్యార్థులచదువులు పరిశోధనలు కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం.శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, ఆర్ఐఎం.రాజు, బి.శ్రీనివాస్, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సుమన్, అన్వేష్,ఉపాధ్యాయులు విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం మడికొండ ప్రజలకు శాసనసభ్యులు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలలో ఒక్కటి నెరవేర్చలేదని గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు ఎన్నికల వాగ్దానాలను గుర్తు చేస్తూ బుధవారం ఆయన స్థానిక ఎమ్మెల్యేకు బహిరంగ లేఖ రాశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యు లు మడికొండ అంబేద్కర్ విగ్రహంసాక్షిగా గ్రామ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన వా గ్దానాలను నేటికీ నెరవేర్చని కారణంగా గ్రామ ప్రజల పక్షాన వాగ్దానాలను గుర్తు చేస్తూ లేఖ రాయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు దువ్వ విజయ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షు లు నీలం వేణుయాదవ్, నాయకులు ఆరె రమేష్, వినయ్ పాల్గొన్నారు.

బాధిత వృద్ధురాలికి సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-నడికూడ



నడికూడ గ్రామానికి చెందిన యాదెండ్ల పోషమ్మ ఇల్లు తెల్లవారు జామున 3గంటల సమయంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి సర్పంచ్ ఊర రవీందర్ రావు చేరుకొని వృద్ధురాలిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, రావుల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై విద్యార్థుల ధర్నా, రాస్తారోకో

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింత నెక్కొండలో బుధవారం వరంగల్-మహ బూబాబాద్ రహదారిపై అరగంట పాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ క్ర మంలో వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే అక్కడికి మీడియా చేరుకుంది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. మాకు గత సంవత్సరంలో చింత నెక్కొండ నుండి ములుగురోడ్డు, అదాలత్ వరకు తెలంగాణ ఆర్టీసి వరంగల్ డిపో నుండి బస్‌పాస్‌లు జారీ చేశారు. ఈ సంవత్సరం గవిచర్ల నుండి అదాలత్ వరకు బస్‌పాస్‌లు జారీ చేయడంతో పలు ఇబ్బందులు పడుతు న్నామని ఆరోపించారు.

సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో మాదిరి గానే అదాలత్ నుండి చింత నెక్కొండ వరకు బస్‌పాస్‌లు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఆందోళనలు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లక్ష్మణ్, వికాస్, గణేష్, సాయి, కార్తీక్, రాజేష్, అభినయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సామాజిక, ఆర్థిక, సాధికారత, అసాధారణ పరిస్థితులలో, అత్యుత్తమరంగాలలో ప్రతిభ చూపిన సాధకులకు (మహిళలకు) అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా ఇచ్చే రాష్ట్రస్థాయి అవార్డుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మహిళలు, వృద్ధులు, పిల్లల సంక్షేమ శాఖ అధికారి జయంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న మహిళలు ఇంటి నెంబర్ 8-3-222, వెంగల్ రావు నగర్, అమీర్పేట హైదరాబాద్‌లోని సంచాలకుల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని, టిజిఎస్ఆర్‌సిడబ్ల్యూ.జిమెయిల్.కం ద్వారా సంప్రదించాలని సూచించారు.

హమాలీ కార్మికులకు టీ-షర్టులు పంపిణీ



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో ఎగుమతులు-దిగుమతులు చేస్తున్న 20 మంది వర్తక హమాలీ కార్మికులకు మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ వ్యాపారస్తులు గంగావత్ అరుణ్ నాయక్‌లు బుధవారం టి షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు భూక్య యాకన్న



నవతెలంగాణ-జఫర్‌గఢ్

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యం కల్పించడంలో విఫలమైందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు భూక్య యాకన్న పేర్కొన్నారు. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తల్లడిల్లి పోతున్నారని మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్‌తో కలిసి విద్యాశాఖ ఏఓ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ విద్యార్థులకు కనీసం మూత్రశాల లేకపోవడం వల్ల అమ్మాయిలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అటు బయటకి పోలేక ఇబ్బందులు పడుతున్నారు.కనీసం తాగడానికి మంచినీటి సౌకర్యం లేకపోవడంనిజంగా బాధాకరమని తెలంగాణ ప్రభుత్వం బంగారు తెలంగాణ అని చెప్పుకోవడం తప్ప ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదన్నారు. శిథిలావస్థకు చేరుకున్న బంగ్లాలలో విద్య బోధన చేయడం అంటే బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తక్షణమే మండల కేంద్రంలో ఉన్న జీ తమడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, కనీసం వారికి సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం బంగారు భవిష్యత్తు ఆగం చేయడమే అన్నారు. కాబట్టి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీరటి సురేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడో యాత్రకు ప్రజల ఆధరణ అద్భుతం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హత్ సే హత్ జోడోయాత్ర ఉదయం 10 గంటలకు పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో కేసముద్రం మండలం నుంచి అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ బూత్ ఎన్రోలర్స్ మండల పార్టీ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొని దిగ్విజయం చేసినందుకు వారందరికీ మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. యాత్రలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు దసురు నాయక్, గంట సంజీవరెడ్డి జిల్లా నాయకులు,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు గంధసిరి శ్రావణ్, ముదిగిరి సాంబయ్య, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ఇస్లావత్ చందు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, సత్యానందం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అయుబ్ ఖాన్, సారయ్య, ఎంపీటీసీ ధరావత్ బాలు, కూరెల్లి సతీష్, చిన్న వెంకన్న పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల



పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ నెల 12 నుండి పాలకుర్తిలో ప్రారంభమై పాదయాత్రను జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి కోరారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల ను పరిష్కరించాలనే డిమాండ్‌తో జరుగుతున్న పాదయాత్ర గోడ పత్రికను బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులతో ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో వెట్టిచాకిరీ చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, అర్హులైన బిల్ కలెక్టర్‌లను పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కొరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్వర్యంలో 17 రోజుల పాటు సాగుతున్న ఈ పాదయాత్రలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు రాజు, ప్రేమ్ కుమార్, ప్రేమ్ చంద్ ,శ్రీను, నరేష్, రాణా సచిన్ తదితరులు ఉన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి


మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి యు. తిరుపతి


నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 11న తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సంబంధించిన కేసులు మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని తొర్రూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి యు.తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు రాజీకీయ అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, ప్రీ లిమిటేషన్, ఫ్యామిలీ కేసులు పరిష్కరించబడతాయని కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివల్ల ఎంతో విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చని, రాజీమార్గం అనేక సమస్యలకి పరిష్కారం చూపుతోందని ఆయన తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గార్ల





జాతీయ స్థాయిలో జేఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్ పేపర్1 ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసికి విద్యార్థులు ప్రతిభను కనబరచినట్లు ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిసి గ్రూప్‌కు చెందిన బి.ఆకాష్ 72.5 శాతంతో పర్సెంటేజ్‌ను సాధించాడు. డోర్నకల్ మండలం రాజు తండాకు చెందిన బానోత్ కిషన్-నీలల కుమారుడు ఆకాష్ వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించి ప్రతిభను కనబరచాడు.అదే విధంగా టి.లహరి 56 శాతం పర్సంటేజ్ సాధించి ప్రతిభను కనబరిచింది.కొత్తగూడెం సూపర్‌డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో హెూంగార్డుగా విధులు సుధాకర్-జ్యోతి దంపతుల కుమార్తె లహరి ప్రతిభను కనబరచింది. విద్యార్థులు కష్టపడి చదివి వీరిని ఆదర్శంగా తీసుకొని త్వరలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల అధ్యాపకులు కొప్పిశెట్టి సురేష్, జోగ్య నాయక్, వి.రవీందర్, టి.నాగేశ్వరరావు, సోమన్న, రాంబాబు, యూ.శ్రీనివాస్, ప్రసాదరావు, సుజాత, స్రవంతి, పి.నాగేశ్వరావు, విమల, అంబేద్కర్, రాజశేఖర్, కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరచిన విద్యార్థులను అభినందించారు.

రెండు పడక గదుల ఇండ్లు అన్ని సౌకర్యాలతో అందించాలి

జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

రెండు పడక గదుల ఇళ్లను అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రారంభోత్సవానికి అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రామచంద్రపురంలో నిర్మించిన 200 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు కల్పిస్తున్న సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెండు పడక గదుల ఇండ్లకు నిర్మిస్తున్న మరుగుదొడ్ల పైపులైన్ల పనులను, సంపు నిర్మాణాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలిస్తూ పనులు వేగవంతంగా ఉండాలని నెలాఖరు లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులలో జాప్యం జరగరాదని అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిర్ణీత సమయంలో అందజేయాలన్నారు.ఈనెల 10వ తేదీ లోపు లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని పూర్తి చేసిన నివేదికను మునిసిపాలిటీ తాసిల్దార్ కార్యాలయంలో ప్రదర్శింప చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.రహదారుల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, విద్యుత్ లైన్ కొరకు పోల్స్ వేయించాలని స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూం నిర్మాణాల రహదారిని వైకుంఠధామం వరకు కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పించాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్,ఉపఅధికారులు రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తాసిల్దార్ నాగ భవాని, హౌసింగ్ డిఇ సదానందం పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఆధిపత్య పోరు...

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుగా జనగామ మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ స్థానిక నాయకత్వం ఆధిపత్య పోరును చూపెడుతోంది. ఉన్నదే కొద్దిపాటి సంఖ్యాబలం అనుకుంటే అందులో ఇద్దరు ఫోర్ లీడర్లు కాగా మరొకరు డిప్యూటీ లీడర్. పార్టీలో ఉన్న వర్గ పోరు మున్సిపాలిటీలో కూడా కనిపిస్తోంది. ఒక్కో వర్గానికి ఒక్కో ఫ్లోర్ లీడర్‌ను నియమించుకున్నారు.జనగామలో కాంగ్రెస్ పార్టీలో నాయకులు మూడు వర్గాలుగా విడిపోయి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది కౌన్సిలర్లు గెలుపొందగా ఆ తర్వాత ఇరువురు 'చేయి' జారిపోయారు. పార్టీ మారిన వారిలో ఒకరు అధికార పార్టీ తరపున ఫోర్ లీడర్‌గా ఉన్నారు. ఇక మిగిలిన 8 మందిలో ముగ్గురు కౌన్సిలర్లకు పదవులు లభించినట్లునట్లైయింది. అధినాయకత్వం పర్యవేక్షణ లేక కౌన్సిలర్లు ఆగమాగమవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. అధికార పార్టీలో ముసలం పుట్టి అసమ్మతితో రచ్చకెక్కినా మున్సిపాలిటీలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ దాన్ని రాజకీయంగా క్యాష్ చేసుకునే ప్రయత్నాలు ఏవి చేయడం లేదనే అపవాదును మూటగట్టుకుంది. ఇంత జరుగుతున్నా మూడు వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులెవరు సొంత పార్టీ కౌన్సిలర్లను చేరదీసి చర్చించిన దాఖలాలేవి కనిపించడం లేదని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.ఉన్న 8 మంది కౌన్సిలర్లలు కూడా ఏక నాయకత్వం కింద ముందుకు సాగుతున్నట్లు లేదు. వారే సైన్యంగా, వారే నాయకులుగా ఎవరికి తోచిన రీతిలో వారు తమ ఉనికి కోసం, పార్టీ ఉనికి కోసం పాకులాడుతున్నట్లుగా స్పష్టమవుతుంది. జనగామ నుండి నాలుగు పర్యాయాలు గెలిచి మూడుసార్లు మంత్రి పదవి చేపట్టి, సీనియర్ నాయకులుగా పొన్నాల లక్ష్మయ్య గాని, ప్రస్తుతం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉన్న జంగా రాఘవరెడ్డి కాని, వచ్చే ఎన్నికల్లో జనగామ నుండి అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కానీ మున్సిపాలిటీ 'రచ్చ'లో ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని జోక్యం చేసుకుంటున్నట్లుగా కనిపించడం లేదు.సాధారణంగా ఏ సభలోనైనా ఏ రాజకీయ పార్టీ తరపున అయినా ఒకరు నాయకుడిగా వ్యవహరిస్తుండడం తెలిసిందే. పార్టీ తరపున ఫలానా సభ్యుడు సభలో నాయకుడుగా వ్యవహరిస్తుంటాడని పార్టీ నాయకత్వం సభాధ్యక్షునికి లేఖను అందజేస్తుంది. ఇక్కడ మాత్రం రెండు వర్గాలకు చెందిన నాయకులు ఇరువురు కౌన్సిలర్లను ఫోర్ లీడర్లుగా నియమించుకున్నారు. జనగామ మున్సిపాలిటీలో 6వ వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి, 24వ వార్డు కౌన్సిలర్ గంగారబోయిన మల్లేశంలు కాంగ్రెస్ పార్టీ తరపున ఫ్లోర్ లీడర్లుగా కొనసాగుతున్నారు. కాగా 16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రాంచంద్రం డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా ఉన్నారు. సీనియర్ సభ్య రాలు అయిన వంగాల కళ్యాణి పొన్నాల వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుండగా, మ రో ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేశం ప్రస్తుతం జంగా రాఘవరెడ్డి వర్గానికి చెందినట్లుగా ప్రచారంలో ఉంది.డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గాదెపాక రాంచంద్రం కూడా డిసిసి అధ్యక్షులు రాఘవరెడ్డి వర్గానికి చెందినవాడే. గంగారబోయిన మల్లేశంను జిల్లా పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి నియమించుకోగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజీ వంగాల కళ్యాణిని ఫ్లోర్ లీడర్‌గా ప్రకటిస్తూ లేఖ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ కాని, కమిషనర్ కాని ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున ఇరువురు కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ల హోదాలో హాజరవు తుండడం విశేషం.ఒక పక్క జాతీయస్థాయిలో పార్టీ అధినేత రాహుల్ గాంధీ, మరోపక్క రాష్ట్ర స్థాయిలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి యాత్రల పేరుతో దేశ ప్రజలను, పార్టీ కార్యకర్తలను ఏకతాటిపై తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం స్థానిక నాయకత్వంలో లోపించిందనే చెప్పాలి. మూడు ముక్కలైన నాయకత్వం 8 మంది కౌన్సిలర్లలో ఏకాభిప్రాయం సాధించి మున్సిపాలిటీలో ఏక నాయకత్వం తీసుకురాలేక పోయింది. కాంగ్రెస్ కౌన్సిలర్లు అధికార పార్టీ అసమ్మతికిచ్చిన మద్దతు ఎన్ని మలు పులు తిరుగుతుందో కాలమే నిర్ణయిస్తుంది.



కార్యకర్తలకు అండగా పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట గ్రామ నివాసి పురాణము సతీష్ మరణించిగా ఆయన కుటుంబానికి బియ్యం అందించడం జరిగింది. పార్టీ ఎప్పుడు కార్యకర్తల అందరికి అండగా ఉంటుందని పొన్నాల లక్ష్మయ్య చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి అల్వల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు గార్లపాటి మహిపాల్ రెడ్డి, మండల కోశాధికారి దేవరకొండ రమేష్, మండల కార్యదర్శిలు అవధూత శ్రీనివాస్, పందిపెల్లి నర్సిరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన, టౌన్ ఉపాధ్యక్షులు అల్వల రమేష్,1 వార్డ్ మెంబర్ గోలి బుచ్చి రాజు, కూరకుల హరి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని దేవుని గుట్ట తండాలో వార్డ్ నెంబర్ దేవోజి భార్య పార్వతి (38) సంవత్సరాలు అదేవిధంగా బంజర గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు గుగులోతు ప్రదీప్ తండ్రి గుగులోత్ బన్సీ (60) సంవత్సరాలు బుధవారం మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుందర్ రాంరెడ్డి తగిన ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, నాయకులు శీల తిరుమలేష్, గడ్డం ఎల్లయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

వేతనాల పెంపు అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

గత సంవత్సరం మార్చి 15న అసెంబ్లీలో ప్రకటించినప్పటి నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ మిడ్డేమీల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల వలన రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి నుండి 3 వేల రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని తెలిపారు. అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో, అప్పులు తెచ్చి వంటలు చేసి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం మార్చి 15న అసెంబ్లీలో ముఖ్యమంత్రి వేతనాల పెంపు ప్రకటన చేశారన్నారు. ఈ నెల 6వ తేదీన విడుదల చేసిన జీవో నెంబర్ 8లో వేతనాల అమలు గురించి స్పష్టత లేదన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన నాటి నుంచి అమలు చేయాలని అదేవిధంగా కోడిగుడ్లను, గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సమ్మెట రాజమౌళి, శ్రామిక మహిళా జిల్లా కో కన్వీనర్ తోట పుష్ప, మిడ్డేమీల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రుజన్య, ఆర్.ధనలక్ష్మీ జిల్లా నాయకులు యాకమ్మ, ఉపేంద్ర, కళమ్మ మమత, ఉమ, రాణి, ప్రమీల, పద్మ, జయమ్మ దివ్య, నాగమణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.





వాహనాల వేలంతో 3 లక్షల 97 వేల ఆదాయం

నవతెలంగాణ-గూడూరు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, బి.కిరణ్ గారి ఆధ్వర్యంలో 7 వాహనాలకు బుధవారం బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. దీనిలో 7 వాహనాలు బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా 3,36,600 దీనికిగాను జిఎస్టి ద్వారా 60,588 మొత్తంగా 3,97,188 ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. వాహనాల బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, నర్సంపేట, హనుమకొండకి చెందిన సుమారు 40 నుంచి 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, శ్రీ బి కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి, ఎస్సై జయశ్రీ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని సీతానగరం గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఏసీఎంఓ ఈరులాల్, కొత్తగూడ ఏటీడబ్ల్యూ భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గంగునాయక్‌లు అందజేశారు. ఐటీడీపీఓ ఆదేశాల మేరకు పాఠశాలలో చదువుతున్న 67 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పరశురాములు, రవి, వెంకటరమణారావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, నాగయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ చేతిలో మరోసారి మోసపోవద్దు

నియోజకవర్గానికి రిజర్వాయర్లు వైఎస్సార్ ఘనత

ఇద్దరూ ఉపముఖ్యంత్రులైనా అభివృద్ధి గుండు సున్నా

వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



నవతెలంగాణ-వరంగల్

సీఎం కేసీఆర్ ఉద్యమం పేరిట అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నేరవేర్చకపోగా, మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా చేసిన సీఎం కేసీఆర్ మాటల్ని మరోసారి నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆమె చేపట్టిన మహాప్రస్థానం పాద యాత్ర 3600 కిలోమీటర్లకు వచ్చింది. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు కాలేదని మండిపడ్డారు. ప్రజలకు కేసీఆర్ వెన్నుపోటు పొడిస్తే, తెలంగాణా గడ్డకు సేవ చేయాలని, హామీల రూపంలో కేసీఆర్ చేసిన మోసాలను బయట పెట్టేందుకే పార్టీ స్థాపించానని స్పష్టం చేశారు. వైయస్సార్ హయాంలో బడుగు బలహీనర్గాలకు, విద్యార్థులకు, రైతులకు మేలు జరిగే పలు పథకాలు రూపొందించారన్నారు. నియోజక వర్గానికి రిజర్వాయర్లు అందించి, లక్షన్నర ఎకరాలకు సాగునీరందించిన ఘనత వైఎస్సార్ దే అన్నారు. నియోజక వర్గంలో ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం ఇద్దరూ ఉపముఖ్య మంత్రిగా ఉండి చేసిన అభివృద్ధి గుండు సున్నాని అన్నారు. వీరికి తీరిక లేదట.. రాసలీలల రాజయ్యని ఒకరంటే, ఎన్‌కౌంటర్ల కడియం అని పోటాపోటీగా విమర్శలు చేసుకుంటూ, కనీసం ప్రజల సోయి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. కడియం మంత్రిగా 14ఏండ్లుగా ఉండి, ఒక్క డిగ్రీ కళాశాల తేలేదని, ఉచిత సలహాలు మాత్రం ఇస్తున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే రాజయ్య కేసీఆర్ దేవుడనీ, తాను పూజారిని అంటున్నాడు. కేసీఆర్ రాష్ట్రానికి 420 అయితే, నియోజక వర్గంలో రాజయ్య 420గా వర్ధించారు. ఇద్దరూ డబల్ నాయకులున్నా ఇక్కడ డబల్ అభివృద్ధి చేయాలిగానీ,ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి, గాడిదలు కాస్తున్నారనీ ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో మద్దతుగా నిలిచి, ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్ బిడ్డగా తనను ఆశీర్వదించాలని, అధికారంలోకి వస్తే మళ్లీ వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్ రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జీ సంపూల యిర్మియా, గాయకుడు ఏపూరి సోమన్న, జయపాల్ రెడ్డి, ఊరడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ భూతం లాంటివాడు....

పట్టి సీసాలో బంధించాలి... లేకపోతే తట్టుకోలేం

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చిట్ చాట్

నవతెలంగాణ-మహబూబాబాద్



కేసీఆర్ భూతం లాంటివాడు అని... పట్టి సీసాలో బంధించాలని... లేకపో తే తట్టుకోలేము అని... టీపీసీసీ అధ్యక్షుడు అనుమల రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడూ యాత్రలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో విలేకరులతో మాట్లాడారు. 2024 జనవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు అవుతుంది అని, మొదటి సంతకం పోడుభూముల సమస్య పరిష్కరిస్తాం అని అన్నారు. కెసిఆర్ లాక్కున్న పోడు భూములన్నిటికీ తిరిగి పట్టాలు ఇస్తామని అన్నారు. పొంగులేటి సిద్ధాంతం మంచింది... అయన ఎంచుకున్న బీజేపీ విధానం సరైంది కాదు అని అన్నారు.

పొంగులేటి కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తాం...

ఇప్పటికే బీజేపీలో చేరిన వారు ఇబ్బందులు పడుతున్నారు. బిజెపి ప్రభుత్వంలో చేరిన ప్రజాప్రతినిధులు ఇప్పటికే మనస్థాపంతో కుంగిపోతున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. నేను కేసులకు భయపడను... నాకు కొత్త ఏమి కాదు అని అన్నారు. ప్రజలకు ప్రవేశం లేని అమరవీరులను ఆదుకొని ప్రగతి భవన్ ఎందుకని..? దాన్ని కూల్చివేస్తామని..? తప్పేంటి అని ప్రశ్నించారు. జేఏసీ అంటేనే జాయింట్ యాక్షన్ కమిటీ అన్నారు. కెసిఆర్‌కి చేతకాదనే కోదండరాంను జేఏసీ చైర్మన్ చేశారని అన్నారు. ఉద్యమ సమయంలో జానారెడ్డి కాళ్ళమీద పడ్డ వ్యక్తి కేసిఆర్ ఇప్పుడు తానే సాధించినట్లు విర్రవీగుతున్నాడని విమర్శించారు. తెలంగాణ పదాన్ని అసహ్యించుకున్న వాళ్ళను కెసిఆర్ ప్రగతి భవన్‌లో కూర్చో బెట్టిండు... మంత్రి పదవులు ఇచ్చిండని విమర్శించారు.

90 శాతం తెలంగాణ ద్రోహులు మంత్రులుగా ఉన్నారని అన్నారు. రసమయి బాలకిషన్ ఉద్యమకారుడు, విద్యావంతుడు మంత్రిని చేయొచ్చు కదా..? అని ప్రశ్నించారు. ఏబీసీడీలు రాని ఎర్రబెల్లిని కులం చూసుకొని మంత్రిని చేశారు. అని ఆయన మంత్రిత్వ శాఖ పేరును తప్పులు లేకుండా రాయడం కూడా రాదు అని విమర్శించారు. కోవర్ట్ ఆపరేషన్లలో దయాకర్ రావు ఎక్స్‌పర్ట్ అని అందుకే మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన 12 మంది ఎమ్మెల్యేల పై సీబీఐ విచారణ జరిపించాలి. కెసిఆర్ రాష్ట్రంలో 3 వేల లిక్కర్ షాపులు... 60 వేల బెల్టు షాపులు ఏర్పాటు చేసి ప్రజలను తాగుబోతులను చేశాడు అని విమర్శించారు. రుణమాఫీ చేయకపోవడంతో రైతలు అప్పులపాలై సూసైడ్ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని విమర్శించారు. ప్రాజెక్టు కోసం లక్ష యాభై వేల కోట్లు ఖర్చు పెట్టారని, ఒక్కొక్క జిల్లాకు వెయ్యి కోట్లు ఇస్తే 33 వేలకోట్లతో నీటి సమస్య పరిష్కారం అయ్యేది కదా..? అని ప్రశ్నించారు. కెసిఆర్ పాలన కమిషన్ల పాలనని అని విమర్శించారు.

ప్రోటోకాల్ విస్మరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-వరంగల్

మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలో నిన్న ఎమ్మెల్యే రాజయ్య ఫోటోకాల్ పాటించకుండా సర్పంచ్‌లను అగౌరపరిచారని సర్పంచులు చెట్ల స్వరూపరాణి, భూపాల్ రెడ్డి, మల్లేశం, భాస్కర్,చిన్న యాదమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్య గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టకుండానే కమీషన్లకు పాల్పడుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాడని కడియం శ్రీహరి వర్గీలమైన మమ్మల్ని కించ్చ పరుస్తూ ఎమ్మెల్యే ఎంపీపీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సహకారంతోనే గ్రామాలను అభివృద్ధి చేశారు. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గణపతి ఆయా గ్రామాల్లో స్థానిక సర్పంచులు లేకుండా అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తోటి సర్పంచులను అవమానించడం అన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు పెళ్లి దేవేంద్ర, మోహన్ రెడ్డి, తుంగ స్రవంతి, నాగరాజు, నాయకులు సోమిరెడ్డి,సోమయ్య పాల్గొన్నారు.

పెండింగ్ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ జరగాలి

తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్

నవతెలంగాణ- కురవి

తెలంగాణలో పేదరికం కారణంగా ఆడపిల్ల పెళ్లి ఆ కుటుంబానికి భారం కాకూడదనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం కొన్ని కారణాల వలన అర్హులైన లబ్దిదారులకి సకాలంలో అందడంలేదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్ నాయక్ అన్నారు.కురవి తహసిల్దార్ తక్షణమే స్పందించి లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూడాలని బుధవారం తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందడం లేదని, ఆయా కుటుంబాలు అప్పుల పాలై, తెలంగాణ ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదనీ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తు చేసుకొని సంవత్సరం పూర్తి అవుతున్నా నేటి వరకు చెక్కులు ఇవ్వకుండా, లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాణోతు కిషన్ నాయక్, గణేష్ నాయక్, రాజునాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణ ఏర్పాటు అభినందనీయం : సీపీఎం

నవతెలంగాణ-వరంగల్

డబుల్ బెడ్ రూమ్ ఏసీ రెడ్డి కాలనీలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం అభినందనీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్‌లు అన్నారు. క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలను పరిశీలించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేసినటువంటి మున్సిపల్ చైర్మన్ పోకల జమునకు, కమిషనర్ రజినీలకు డబుల్ బెడ్ రూం కాలనీ ప్రజల పక్షాన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, నాయకులు జెర్రిపోతుల యాకస్వామి, మారబోయిన మల్లయ్య, వేణు బూడిద సత్తయ్య, ప్రమీల సినేటి లక్ష్మీ తాళ్లపల్లి అనిత, నాగవల్లి రవి నర్సమ్మ రవి దినేష్, పాల్గొన్నారు.



నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి

నవతెలంగాణ-సుబేదారి

భవన నిర్మాణం లో పనిచేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. బుధవారం ఏసీఎల్‌కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తోట బిక్షపతి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ వాళ్లకు చెందాల్సిన క్లైమ్లను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. క్లైములు దరఖాస్తు చేసుకున్న కార్మికులు రోజులు తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నాన ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి అధికారులు ,ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం విడి పరిహారం చెల్లించాలని అన్నారు. కార్మికులకు అడ్డాల వద్ద అన్ని వసతులతో కూడిన షెడ్లు నిర్మించి ఇవ్వాలని యాభై ఐదు సంవత్సరాలు నిండిన కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ప్రమాదంలో మరణించినకార్మికులకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా,సహజ మ రణానికి రూ.5లక్షలు, పెళ్లి కానుక రూ.1 లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు జక్కురాజ్ గౌడ్ , మద్దెల ఎల్లేష్, బొట్ల ప్రభాకర్, మునగాల బిక్షపతి, గుంటి రాజేందర్, అమృతయ ,ప్రసాద్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

సమీక్షా సమావేశంలో కలెక్టర్ డాక్టర్ బీ.గోపి



నవతెలంగాణ-వరంగల్

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని గర్భిణీలను చైతన్యవంతం చేస్తూ ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యాధికారులు, సిబ్బంది కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బీ.గోపి పేర్కొన్నారు. బుధవారం వరంగల్ జిల్లావైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై కలెక్టర్ డాక్టర్ బి గోపి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు దవాఖాన లో జరుగు ప్రసవాల గురించి, సి సెక్షన్ ఆపరేషన్ల గురించి వివరంగా తెలుసుకొని తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. జిల్లాలో సి సెక్షన్ల ఆపరేషన్ తగ్గించాలని ఇన్స్టిట్యూషనల్ డెలివరీస్‌ను పెంచాలని ఆదేశించారు. జిల్లాలో గర్భస్రావాలు జరగకుండా పిసిపిఎన్‌డిటి ఆక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ఈ సంజీవిని ద్వారా జిల్లాలో ఉన్న 118 సబ్‌సెంటర్ల ద్వారా ఆరోగ్య సేవలందించాలని, ఎంక్వస్ ప్రమాణాలను పెంచి జిల్లాలో ఎక్కువ పీహెచ్‌సీలు యూహెచ్‌సీలు ఆధునికరించి ఇన్క్వాస్ ద్వారా వచ్చే లాభాలను పొందాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ,అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుందర్ సింగ్ ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ సెల్లా మధుసూదన్ ,ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, రాజ్ కుమార్, స్టాటిటికల్ ఆఫీసర్ విజయలక్ష్మి ,జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి , ప్రతాపగిరి ప్రసాద్, డిడిఎం నితిన్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం నమోదు ప్రక్రియ పై ఓటరు నమోదు అధికారి డిఆర్‌వో వాసుచంద్ర అధ్యక్షతన డిబ్ల్యూ వో సబిత,అడిషనల్ డి ఎమ్ హెచ్ ఓ మధన్ మోహన్‌రావు, హనుమకొండ తహశీల్దార్ రాజ్ కుమార్, బూత్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్‌వో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శాసనసభ నియోజకవర్గం -105హనుమకొండకు సంబందించి ఓటరు గుర్తింపు కార్డు కు ఆధార్ అనుసంధానం చేయు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, ఫోటో సిమిలారిటీ ఎంట్రీస్,పూర్ క్వాలిటీ ఫోటోలు గుర్తించడం ఈ మూడు అంశంలపైన సంబంధిత బూత్‌స్థాయి అధికారులు,సూపర్ వైజర్లతో ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీదర్, బూత్ లేవల్ ఆఫీసర్స్ ఆశా వర్క ర్లు, సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు జర్నలిస్టులకు తీవ్ర గాయాలు





నవతెలంగాణ-నర్సంపేట

గురుకుల విద్యార్థులు అస్వస్థత పాలైన సంఘటనపై కవరేజ్ వెళ్తున్న ఇద్దరు జర్నలిస్టులు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైయ్యారు. బుధవారం పట్టణంలోని వల్లబ్‌నగర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థత పాలై ఆసుపత్రిలో చేరిన సమాచారం మేరకు ఏబీఎన్ జర్నలిస్టు బూర వేణు, హెచ్ఎంటీ జర్నలిస్టు గాండ్ల ప్రదీప్ కుమార్ కవరేజ్ కెళ్లారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కవరేజ్ చేశాక వారు అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై వల్లబ్‌నగర్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల వద్దకువెళ్తుండగా మార్గ మధ్యంలో ఓ ట్రాలీ వాహనం ఎదురుగా వచ్చి ఢీ కొన్నది. ఈ సంఘటనలో ప్రదీప్ కుమార్, వేణుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రథమ చికిత్స చేసిన వైద్యులు ప్రదీప్ కుమార్‌కు తీవ్ర గాయాలు అయినందున వరంగల్‌లోని ఆసుపత్రికి సిఫార్సు చేశారు.

అక్కడ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు ప్రదీప్‌ను చేర్పించగా వైద్యులు శస్త్ర చికిత్స చేశారు.అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని చెప్పారు. నర్సంపేటలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ఏబీఎన్ జర్నలిస్టు వేణుకు మోకాలికి శస్త్ర చికిత్స చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటపై సమాచారం తెలుకొని వెంటనే స్పందించారు. ఆసుపత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఆసుపత్రిలో అయ్యే ఖర్చులన్నీ తానే చెల్లిస్తాననీ అధైర్యపడొద్దని ప్రదీప్ కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. వరంగల్‌లోని ఆసుపత్రిని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్ సందర్శించారు. ప్రదీప్‌ను పరామర్శించారు. వైద్యులతో ఆరోగ్య పరిస్థితి, చికిత్స విషయంపై అడిగి తెల్సుకొని ఎమ్మెల్యేకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

శ్యామల చెరువు బఫర్ జోన్‌లో

కట్టడాలను నిలిపివేయాలి

- నిర్వాహకులను ఆదేశించిన ఐబీ ఎఈ
- కొనసాగుతున్న అక్రమ నిర్మాణం



నవతెలంగాణ-హసన్‌పర్తి

శ్యామల చెరువులో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని 55వ డివిజన్ ప్రజలు ఈ నెల 1వ తేదీన కలెక్టర్‌ను వేడుకున్నారు. నవ తెలంగాణ దినపత్రికలో ఈ నెల 2వ తేదీన ప్రచురితమైన వార్తా కథనంపై ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఈ విషయంపై స్పందించిన ఐబీ ఏఈ శ్రీనివాస్ శ్యామల చెరువు బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి మండలం భీమారం శివారు శ్యామల చెరువు బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను ఆయన పరిశీలించి నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే అక్రమ కట్టడాలను నిలిపివేయాలని ఆదేశించినప్పటికి సంబంధిత నిర్వాహకులు బఫర్ జోన్‌లోనే అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో సంబంధిత ఐబీ ఏఈ శ్రీనివాస్ తక్షణమే ఇందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించి దీని వెనక ఉన్న ప్రజాప్రతినిదులు కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బఫర్ జోన్‌లో కబ్జాకు తెర

భీమారం శివారు శ్యామల చెరువు బఫర్ జోన్‌లో హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టి దీన్ని సాకుగా చూపి మిగతా స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నట్లు స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే శ్యామల చెరువు బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలకు వంతపాడేందుకు బఫర్ జోన్‌లో హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టినట్లు పలువురు స్థానికులు సంబంది ఐబీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై సంబంధిత ఐబీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నివేధికను జిల్లా కలెక్టర్‌కు అందజేసి బఫర్ జోన్‌లో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేతకు చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

ఆరే ఆత్మగౌరవ సభకు భారీగా తరలిరావాలి

నవతెలంగాణ-ఆత్మకూర్



ఫిబ్రవరి 15 న హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో జరిగే ఆరె కుల సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణ శంకుస్థాపన సభకు భారీ ఎత్తున తరలిరావాలని ఆత్మకూర్ మండల అధ్యక్షులు గువ్వాటి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లకిడే హరీష్ పిలుపునిచ్చారు. బుధవారం వారు మండలంలోని పలు గ్రామాలలో ఆరే కుల సంఘ నాయకులతో కలిసి కుల సంఘం ప్రతి ఇంటికి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిరిసే చంద్రావు, తుమ్మనపల్లి రామేశ్వరరావు, తిరుమలగిరి సర్పంచ్ జిల్లా నాయకులు రంపిస మనోహర్రావు, గ్రామాలఅధ్యక్షులు నకాతి యుగేందర్, వాసూరి సాంబరావు, రంపిస ప్రభాకర్ రావు, మోరే రాజు, మండల గౌరవ అధ్యక్షులు చౌలపల్లి మాజీ ఎంపిటిసి ఆదర్సాని చంద్రావు, లకిడే వీరన్నడుకిరే నాగేశ్వరరావు , కౌడగాని మహేందర్, తిప్పారపు సాంబయ్య, కుసుంబ రాజేందర్, హింగే శ్రీనివాస్, కుల బంధువులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ఫిబ్రవరి 15న హైదరాబాద్ ఉప్పల్ బగాయత్ లో, ప్రభుత్వం కేటాయించిన ఎకరం స్థలంలో ఆరె కుల సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం భారీ ఎత్తున చేయడం జరుగుతుందని అన్ని గ్రామాల నుండి ఇంటికి ఒకరుస్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుకినే సుధాకర్‌రావు, హింగే భాస్కర్ లు, కోరారు. బుధవారం మండలంలోని చింతలపల్లి, దామెర, ఆరేపల్లి, సూరారం, గ్రామాల్లో మండల అధ్యక్షుడు కుడుతాడి రాజు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఆరె కులస్తు లందరూ ఇంటికొకరు తప్పనిసరిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం భీమదేవ రపల్లి మండలం పలు గ్రామాల్లో, వేలేరు మండలం పీసర తదితర గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేసి, సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు అంబీరు శ్రీనివాస్, నరసింగం, సుకినేగోపాల్, గౌతమ్‌రావు, మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, సుక్కినే రవి, అంబిరు చంద్రావు, నరసింగము, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట నుండి మాందారిపేట వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న సైకిలును అతివేగంగా ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం శాయంపేటకు చెందిన చేల్పురి శ్రీనివాస్ సైకిల్‌పై కిరాణా షాప్ కు వెళున్నక్రమంలో మాందారిపేట వైపువెళ్తున్న ద్విచక్ర వాహనం బస్టాండ్ సెంటర్లో అతివేగంగా వెళ్లి ఢీ కొనడంతో శ్రీనివాస్కు తలకు, కుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం ఆటోలో హనుమకొండ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ద్విచక్ర వాహనాన్ని యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. యువకులు అతివేగంగా వెళ్లడం వల్లనే ప్రమాదం జరిగిందని, పోలీసులు కఠిన నియమ నిబంధనలు విధించి వేగా నియంత్రణకు చర్యలు తీసుకోని, ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో టీఎస్ఆర్ఎస్‌కు బంగారు పతకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టు గుట్ట తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థులు సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి 2021-2022 పోటీల్లో అత్యంత ప్రతిభకనబర్చి బంగారు పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రాజకుమారి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన అభినందనసభలో జట్టు క్రీడాకారులను అభినందించి మాట్లాడారు. ఈనెల 5న మహారాష్ట్రలోని సాంగ్లీలో జరిగిన క్రీడా పోటీల్లో జట్టు బంగారు పతకం సాధించడం హర్షణీయమన్నారు.అందులో కెప్టెన్ జానవి సారథ్యంలో బి.మానసకు బెస్ట్ క్యాచర్ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ విజయలక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలకుమారి, ఉపాధ్యాయులు తులసి, రమ, శోభా, స్వజని, స్వర్ణముఖి, విజేత, అరుణ, వినయ్‌కుమార్, క్రిష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.